విశాలాంధ్ర

ప్రకాశం బాపట్ల

ఆదివారం 05 మే 2024 8 పేజీలు

ప్రచారాలపై ఎండల ప్రభావం

- తల్లడిల్లుతున్న అభ్యర్థులు
- వెనుకాడుతున్న కార్యకర్తలు
- ఉదయం, రాత్రికే పరిమితం
- మధ్యాహ్నం ఆత్మీయ సమావేశాలే



విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు: జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఎండల తీవ్రత ఎన్నికల ప్రచారంపై పడుతుంది. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మరోపక్క ఎండ తీవ్రత ఎక్కువ కావడంతో అభ్యర్థులు తల్లడిల్లిపోతున్నారు. నియోజక వర్గంలోని అన్ని గ్రామాలను ప్రచారంలో కవర్ చేయాలనే ఉద్దేశంతో అభ్యర్థులు ఎండను సైతం లెక్కచేయకుండా ప్రచారం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే ఎండకు ప్రచారంలో పాల్గొనేందుకు అటు వైకాపా, టీడీపీ, కాంగ్రెస్ కూటమి అభ్యర్థులకు ఇబ్బందికరంగానే మారింది. ప్రచారంలో పాల్గొనేందుకు మహిళలు తృతీయ శ్రేణి నేతలు కూడా ఎండ తీవ్రతకు ఆసక్తి చూపడం లేదు. దీంతో చేసేది ఏమీ లేక ఉదయం 8 నుంచి 11 గంటల వరకు సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి వరకు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. గత వారం రోజుల నుంచి జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు 39 నుంచి 42 డిగ్రీ వరకు ఎండ తీవ్రత నమోదవుతుంది. దీనికి తోడు కరెంటు సమస్య వెంటాడుతోంది. ఎన్నికల తేది సమీపించే వరకు ఇదే తీరు ప్రచారం కొనసాగిస్తే నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను ప్రచారంతో కవర్ చేయాలంటే కొంత కష్టంగానే మారింది. ఈ నేపథ్యంలో ఎండను సైతం లెక్కచేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ కొంతమంది అభ్యర్థులు ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా ప్రచారంలో తిరిగేవారు వడదెబ్బకు గురికాకుండా సరైన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నా చేసేది ఏమీ లేక - మిగతా 2 లో

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిద్దాం

సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి బలపరిచిన బాపట్ల పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జెడి శీలం, బాపట్ల అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి గంటా అంజిబాబులకు మన మంతా ఓట్లు వేసి గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ పిలుపునిచ్చారు. ఇండియా కూటమి అభ్యర్థుల ప్రచారంలో భాగంగా బాపట్ల మండలం చుండూరుపల్లి గ్రామంలో సీపీఐ సీనియర్ నాయకులు జేబీ శ్రీధర్‌తో కలిసి ఇంటింటికి వెళ్లి గంటా అంజిబాబు జేడీ శీలంకు ఓట్లు వేయాలని కోరారు. ఈ సందర్భంగా సింగరకొండ మాట్లాడుతూ చంద్రబాబు చెబుతున్న మోసపూరిత మాటలను నమ్మవద్దని తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో బడుగు, బలహీనవర్గాల వారికి ఎలాంటి ప్రాధాన్యత లేదన్నారు. ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ బిజెపి ప్రతినిధిగా తెలంగాణలో ఉన్న అతనిని బాపట్లకు తీసుకువచ్చి టీడీపీ ఎంపీ టికెట్ ఇవ్వడం ఎంతవరకు సమంజసం అనేది జిల్లా ప్రజలు ఆలోచించాలన్నారు. బిజెపి,టీడీపీ,జనసేన కూటమి అభ్యర్థి కృష్ణ ప్రసాద్ బాపట్ల ప్రజలకు టికెట్ ఇచ్చేంత వరకు తెలిదని చంద్రబాబు అటువంటి వ్యక్తికి టికెట్ ఇచ్చి ఆంధ్రా వారే అని చెప్పటం సిగ్గుచేటన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం భ్రష్టు పట్టిపోయిందన్నారు. అభివృద్ధి పేరుతో అనుకూలంగా ఉన్న నాయకులకు పార్టీ కార్యకర్తలకు కోట్ల రూపాయలు - మిగతా 2 లో

పార్టీశ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం 2 లో ...

కాంగ్రెస్ అభ్యర్థి జావిద్ అన్వర్ ప్రచారం 2 లో ...

శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే చర్యలు 3 లో ...

పోలీసు శాఖకు సుమతి విశేష సేవలు: ఎస్పీ 8 లో ...

వైసీపీ రాక్షస పాలనకు
చరమగీతం పాడుదాం..!

జనసేన అధినేత పవన్ కళ్యాణ్

విశాలాంధ్ర- రేపల్లె : వైసీపీ రాక్షస పాలనకు ఓటుతో చరమగీతం పాడుదాం అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. రేపల్లె పట్టణంలోని నెహ్రూ విగ్రహం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద వారాహి విజయ భేరీ ఎన్నికల ప్రచార కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ సస్యశ్యామలంగా ఆరుగాలం పంటల పండే డెల్టా ప్రాంతానికి సకాలంలో సాగునీరు అందించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎడారిగా మార్చిందన్నారు. నా ఎస్టీ, నా బీసీ, నా ఎస్సీ అంటూ జగన్ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ప్రజలకు అవసరమైన వైద్యం, విద్య, సాగునీరు, తాగునీరు, గ్రామాలలో పాఠశాలలు మౌలిక వసతులు కల్పించి ప్రజా మన్ననలు పొందాలని సూచించారు. వైసీపీ పాలనలో గ్రామాలలో పేకాటలు, క్లబ్బులు, గంజాయి, రౌడీయిజం, హత్యలు, మానభంగాలు అడ్డు అదుపు లేకుండా సాగుతున్నాయని విమర్శించారు. రానున్న ఎన్నికలలో జనసేన బీజేపీ బలపరిచిన కూటమి తెలుగుదేశం అభ్యర్థులు విజయం సాధించడంతో రాష్ట్ర ప్రజల భవిష్యత్తు మారనున్నదన్నారు. ఎన్డీఏ కూటమి మేనిఫెస్టోలో ప్రకటించిన మెగా డీఎస్సీపై తొలి సంతకం వృద్ధాప్య పెన్షన్ 4 వేలు, దివ్యాంగులకు 6 వేలు, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, యువతకు 20 లక్షల ఉద్యోగాలతో పాటు పలు పథకాలు అందించనున్నట్లు తెలిపారు. రేపల్లె అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో తాగునీరు సాగు నీరు విద్య వైద్యం లా అండ్ ఆర్డర్ వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. ల్యాండ్ సాండ్ గంజాయి మాఫియా వంటి అరా చక శక్తుల పట్ల ఉక్కు పాదం మోపుతామన్నారు. ఒక ఛాన్స్ అన్న జగన్ ప్రభుత్వానికి ఇదే చివరి ఛాన్స్ అని రానున్నది కూటమి ప్రభుత్వమేనని అన్నారు. చెరుకుపల్లి మండలం ఉప్పాలపాలెంలో గత ఏడాది 15 సంవత్సరాల విద్యార్థి అమర్నాథ్ గౌడ్ జరిగిన అమానుష దాడి హత్య వైసిపి రౌడీ మూకల చర్యలను పవన్ కళ్యాణ్ ప్రస్తావిస్తూ తీవ్రంగా ఖండించారు. మహిళ - మిగతా 2 లో

రేపు జగన్ రేపల్లె రాక

విశాలాంధ్ర - రేపల్లె : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సోమవారం ఉదయం 11 గంటలకు రేపల్లెలోని నెహ్రూ విగ్రహం సెంటర్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణరావు శనివారం చెప్పారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కొండపి వైసీపీలో జోష్

- వార్త 4 లో

మొదటిపేజీ తరువాయి

ప్రచారాలపై ఎండల ప్రభావం

ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. మే 13వ తేదీన సార్వత్రిక ఎన్నిక జరగనుంది. అప్పటి వరకు పగటిపూట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల పై చిలుకు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ అధికారులు వెల్లడిస్తున్నారు. అయినా చేసేదీ ఏమీ లేక ప్రచారానికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రచార రథచక్రాలు ఎక్కుతున్నప్పటికీ అయితే వారి ముందు నడిచే కార్యకర్తలు, నాయకులు మాకేంటి ఈ ఖర్మ అని తలలు పట్టుకుంటున్నారు. అప్పటికి డబ్బులు, మందు, భోజన సదుపాయం వంటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నా, ఎండ తీవ్రతను లెక్కచేయడం లేదు. మరోవారం రోజుల పాటు ఇక ప్రచారం చేయక తప్పని పరిస్థితి ఉన్న నేపథ్యంలో ప్రచారంపై వడదెబ్బ ప్రభావం స్పష్టంగా కన్పిస్తుంది.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిద్దాం

కాంట్రాక్టర్లను ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని గండి కొట్టి సొంత ప్రలాభాలను చూసుకుంటున్నారని మండిపడ్డారు. చంద్రబాబు వెనుక పోటు పొడిస్తే జగన్ ముందు పోటు పొడిచాడన్నారని ఎద్దేవా చేశారు. ఒకరు డబ్బు, మద్యంతో మరొకరు లంచాలతో ఉన్నారన్నారు. నీతి నిజాయితీతో ధైర్యంగా ఉన్నప్పుడు అందర్నీ ప్రశ్నించే అధికారం ఉంటుం దన్నారు. సీపీఐ బలపరచిన కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి రాజ్యాంగాన్ని, దేశం, రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమలో చుండూరుపల్లి సీపీఐ గ్రామ శాఖ సభ్యులతో సీపీఐ నాయ కులు సన్నమూరి శ్రీను, వై.శ్రీను, అంకమ్మ రావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ రాక్షస పాలనకు చరమగీతం..

హోం మినిస్టర్‌గా కూడా మహిళలపై జరుగుతున్న దాడులు అత్యాచారాలు పట్ల స్పందించకపోవడం వైసీపీ ప్రభుత్వ పనితనానికి సిగ్గుచేటు నిదర్శనం అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా సత్యప్రసాద్‌ను ఎంపీ అభ్యర్థిగా కృష్ణ ప్రసాద్‌ను సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని జనసైనికులు బిజెపి టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలను పవన్ కళ్యాణ్ కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పి.మురళీధర్ రావు, గుడపాటి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే సోదరుడు అనగాని శివప్రసాద్, జీవి నాగేశ్వరరావు, కే.వెంకటేశ్వరరావు, శివసుబ్రహ్మణ్యం, కొలసాని రాము, దేవగిరి రవిశంకర్, ధర్మ తేజ,
మాజీ జడ్పిటిసి ఎం శివరామకృష్ణ, నిజాం పట్నం జడ్పిటిసి నర్రా సుబ్బయ్య, రేపల్లె పట్టణ టిడిపి అధ్యక్షులు పట్టాభి రామారావు, రూరల్ అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు, జనసేన రాష్ట్ర కార్యదర్శి ఎం భాస్కర్ రావు, ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు గాదె వెంకటేశ్వర రావు, పట్టణ అధ్యక్షులు రాసం శెట్టి మహేష్, రూరల్ అధ్యక్షులు జానకి రామయ్య, బిజెపి నాయకులు గుమ్మడి సాంబశివరావు, అన్నం సాయివరప్రసాద్, బేతపూడి వెంకటేశ్వర్లరావు, కృష్ణ ప్రసాద్, శ్రీనివాసరాజు, బోయిన ఉయ్యూరు రాంప్రసాద్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీశ్రేణులకు చంద్రబాబు దిశా నిర్దేశం

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గ ఎన్నికల వ్యవహార శైలిపై ఆ పార్టీ అధినేత చంద్రబాబు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శని వారం ఆయన దర్శి నెల్లూరు నుండి హెలికాప్టర్లో బయలుదేరి వచ్చారు. పొదిలి రోడ్ లోని కలవకులను చంద్రశేఖర్ వెంచర్లో ఏర్పాటుచేసిన హెలిపాడులో దిగారు. ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డి దర్శి నియోజకవర్గ కూటం అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అద్దంకి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు స్వాగతం పలికారు. హెలిప్యాడ్ వద్ద చంద్రబాబు నాయుడుకు శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందజేశారు. అక్కడ నుంచి రోడ్ షో బయలుదేరి పొదిలి రోడ్లోని స్టేట్ బ్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన సభ ప్రాంగణానికి చేరుకున్నారు. దారి పొడవున వేలాది మంది అభిమానులు కార్య కర్తలు చంద్రబాబు మద్దతుగా జేజేలు పలికారు. ఆయన వారికి అభివాదం చేశారు. పలు అంశాలపై అరగంటకు పైగా సుదీర్ఘంగా మాట్లాడారు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తొలత నియోజకవర్గ సమస్యలను వివరిస్తూ ప్రసంగించారు. తాగునీటి ఎద్దడి విద్య వైద్యం సౌకర్యాల కొరత గురించి ఆమె మాట్లాడారు. ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి తెలుగుదేశం పార్టీలో ప్రారంభించి నిలిచిపోయిన ఇండియన్ డ్రైవింగ్ స్కూల్ మొగిలి గుండాల రిజర్వాయర్ పనులు నడికుడి శ్రీకాళహస్తి రైల్వే నిర్మాణం గురించి చంద్రబాబుకు తెలిపారు. చంద్రబాబు తన ప్రసంగంలో ప్రభుత్వం అధికారం రాగానే అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎంపీగా మంచి పేరున్న కుటుంబానికి చెందిన మాగుంట శ్రీనివాసరెడ్డి ఆదరించి గెలిపించాలని అదేవిధంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గెలుపు మాజీ శాసనసభ్యులు నారశెట్టి పాపారావు దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్ గోరంట్ల రవికుమార్ మాజీ ఇంచార్జ్ పమిడి రమేష్ జనసేన దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్ కరిగిపాటి వెంకట్‌లకు అప్పగించారు. ఆమె గెలుపు కోసం అందరూ కలిసి పని చేయాలని బహిరంగ సభలోనే తన ప్రసంగంలో చంద్రబాబు పేర్కొన్నారు. తిరిగి ప్రయాణమయ్యే ముందు లక్ష్మీ గెలుపునకు ఢోకా లేదని ప్రణాళిక బద్ధంగా పనిచేసుకోవాలని నాయకులకు సూచించారు. వారం రోజులే సమయం ఉన్నందున వ్యూహాత్మకంగా ముందుకు సాగాలని స్థానిక నాయ కులకు బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ నారాశెట్టి పిచ్చయ్య, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మాగుంట గెలుపును కాంక్షిస్తూ విస్తృత ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : టీడీపీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి గెలుపును కాంక్షిస్తూ వారి కుటుంబ సభ్యులు ఒంగోలులోని 9వ డివిజన్‌లో డోర్ టూ డోర్ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే పేద, బడుగు, బలహీన వర్గాలకు మేలు జరుగుతుందని రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తుందని తెలిపారు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసి మరోసారి వైకాపా వారు ఓట్లు అడగడానికి వస్తున్నారని, ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. మాగుంట శ్రీనివాసరెడ్డి పార్టీలకు అతీతంగా అందరితో కలిసిపోతారని, మంచి వ్యక్తి అని తాను ఎంపీగా మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాగుంట శ్రీనివాసరెడ్డి మరదలు సహనారెడ్డి, చెల్లెలు సుధ, సంధ్య, జోత్స్నతో పాటు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్ధన్ సోదరి మాధవి, కుమార్తె అనూషలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం ఒంగోలులోని 49వ డివిజన్‌లో టీడీపీ కార్పొరేటర్ మస్తానమ్మ ప్రాంగణంలో జరిగిన ఆత్మీయసమావేశంలో దామచర్ల జనార్ధన్‌తో కలిసి మాగుంట శ్రీనివాసరెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మరోపక్క మాగుంట శ్రీనివాసరెడ్డి కుమారుడు రాఘవరెడ్డి ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని దర్శి, గిద్దలూరు, మార్కాపురం, కనిగిరి, కొండెపి, నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ మాగుంట గెలుపుకోసం కృషి చేస్తున్నారు. మొత్తం మీద మాగుంట గెలుపును కాంక్షిస్తూ కుటుంబ సభ్యులందరూ జిల్లా వ్యాప్తంగా ప్రచారం చేయడం అందరిని ఆకట్టుకుంది.

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జావిద్ అన్వర్ ప్రచారం

విశాలాంధ్ర-మార్కాపురం : ఇండియా కూటమి బలపరిచిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సయ్యద్ జావిద్ అన్వర్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. జావిద్ అన్వర్ శనివారం పట్టణంలోని పలు వార్డుల్లో విస్తృతంగా పర్యటించి ఓటర్లను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తారని అన్నారు. మా కుటుంబం మొట్టమొదటి నుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ ఆ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా నిరంతరం పనిచేస్తూ వచ్చామని అన్నారు. పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఎన్నికల్లో తనకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిందని అన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్ని రంగాలలో పూర్తిగా సంక్షోభంలోకి కూరకపోయిందని విమర్శించారు. ఉన్న పరిశ్రమలు కూడా ఒక్కొక్కటిగా ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్లాయని, దీంతో ఆయా పరిశ్రమలలో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కోల్పోయి అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకురావడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పశ్చిమ ప్రాంత ప్రజల ఆశాజ్యోతి అయిన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి కాకుండానే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తున్నట్లు చెప్పడం ప్రజలను వంచించడమేనని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్న, పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలన్నా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం మినహా మరో గత్యంతరం లేదని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సయ్యద్ జావిద్ అన్వర్ అన్నారు.

ఉగ్ర, మాగుంటను భారీ మెజార్టీతో గెలిపించాలి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సార్వత్రిక ఎన్నికల్లో కనిగిరి టీడీపీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఒంగోలు పార్లమెంట్ పార్టీ యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్‌బాషా కోరారు. శనివారం కనిగిరి ప్రాంతానికి చెందిన వారు బెంగుళూరులో ఉన్న కుటుంబాలను రజ్జబ్‌బాషా కలిసారు.
ఈ సందర్భంగా రజ్జబ్‌బాషా మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ గ్రామాలకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు కావాలని అన్నారు. కావున ఈ ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బెంగుళూరులో ఉన్నటువంటి ఓటర్లను కలిసినట్లు రజ్జబ్‌బాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

క్రిష్ణ మల్టీ స్పెషాలిటీలో ఉచిత ఆరోగ్యశ్రీ సేవలు

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు సుందరయ్య భవన్ రోడ్‌లోని క్రిష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ కింద కంటి వైద్యం ఉచితంగా నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎంవి కృష్ణారావు పేర్కొన్నారు. హాస్పిటల్ ఆవరణలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ కిందకంటి శుక్లాల ఆపరేషన్, కంటిలో పొరల ఆపరేషన్ ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ఒంగోలు నగర ప్రాంత వాసులు, జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కొడవలివారిపాలెం,కేసవరప్పాడుల్లో 'ఏలూరి' ప్రచారం

విశాలాంధ్ర-పర్చూరు: ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కారంచేడు మండలంలోని కొడవలి వారిపాలెం, కేసవరప్పాడు గ్రామాల్లో శనివారం ప్రచారం నిర్వహించారు. బ్యాలెట్‌పై మొదటి స్థానంలోనే సైకిల్ గుర్తు ఉంటుందని, టీడీపీకి ఓటు వేసి గెలిపించాలని ఏలూరి కోరారు. బాపట్ల ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్‌కు ఓటు వేయాలని తెలిపారు. వారితో పాటు జనసేన పార్టీ రాష్ట్ర ప్రతినిధి పెదపూడి విజయకుమార్, పార్టీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

చిన్నారులను దైవికంగా పెంచాలి

విశాలాంధ్ర - బాపట్ల : బాల్యం నుండే చిన్నారులను దైవికంగా పెంచాలని రక్షణ సైన్యం లెఫ్టినెంట్‌కల్నల్ గేరా థామస్ అన్నారు. బాపట్ల స్థానిక అంబేద్కర్ నగర్ రక్షణ సైన్యం చర్చిలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న విరామ బైబిల్ పాఠశాల తరగతులు ఘనంగా ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా కల్నల్ గేరా థామస్ పాల్గొని వాక్యోపసందేశాన్ని అందించారు. అనంతరం చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల నృత్యాలు చూపరులను అలరించాయి. ఈ కార్యక్రమానికి సంఘ స్థానిక ఉద్యోగస్థులు కెప్టెన్ యం.ఆనంద్ కుమార్,రాజకుమారి దంపతులు అధ్యక్షత వహించారు

మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ చీరాల వాకర్స్ అసోసియేషన్ సభ్యుడైన గోలి మల్లిఖార్జునుడు ఆర్థిక సహకారంతో పేరాల భద్రావతి సమేత భావనాఋషి గుడిలో అన్నదానం నిమిత్తం బస్తా బియ్యం అందించారు. గరల్స్ హైస్కూల్ కూడలి వద్దనున్న శ్రీమహాలక్ష్మీ అమ్మవారి గుడి దగ్గర చల్లని మజ్జిగ చలివేంద్రంను ప్రారంభించి, 350 మందికి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. . ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారుగుళ్ళ గురు ప్రసాద్, గోలి మల్లిఖార్జునుడు, అమరా వీరాంజనేయులు,నారాయణమూర్తి,తిరుపతిరావు,బ్రహ్మానందం,స్వామి,శివాంజనేయప్రసాద్, లాల్, శ్రీకృష్ణప్రసాద్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు భంగం కల్గిస్తే చర్యలు తప్పవు

- ఎస్సై ఎం.వి.శివకుమార్

విశాలాంధ్ర - చీరాల రూరల్ : సార్వత్రిక ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని ఈపురుపాలెం ఎస్సై ఎం.వి శివకుమార్ తెలిపారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు డిఎస్పీ బేతపూడి ప్రసాద్ సూచనలతో సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ ఆధ్వర్యంలో మండలంలోని ఈపురుపాలెం, గవినివారిపాలెం,పిట్టువారిపాలెం,పాపాయిపాలెం,వాడరేవు గ్రామాలలో రౌడీ షీటర్ల గృహాలను సందర్శించి ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని,లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు, బీ.ఎస్.ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

నల్లపనేని నాగేశ్వరరావు

విశాలాంధ్ర - యద్దనపూడి : చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని,మండల టీడీపీ అధ్యక్షులు నల్లపనేని నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని యద్దనపూడి,గన్నవరం,పూనూరు,అనంతవరం యనమదల,చింతపల్లిపాడు, సురవరపల్లి తదితర గ్రామాలలో టీడీపీ నాయకులు కార్యకర్తలు విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాలెట్ నమూనాలు చూపించి పర్చూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి సాంబశివరావుకు బాపట్ల పార్లమెంటు అభ్యర్థి కృష్ణ ప్రసాద్‌కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు గ్రామంలో ఇంటింటికి తెలియజేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు నల్లపనేని రంగయ్య చౌదరి,కనపర్తి నాగేశ్వరరావు,గుదే తారక రామారావు,రాయపాటి సీతయ్య,వజ్జా సుబ్బరామయ్య,కొరటాల వంశీకృష్ణ, కోయ సతీష్,సింగ్

చందర శేఖర్, దొడ్డ అప్పారావు మహేష్, కర్లపూడి నారాయణస్వామి ,వంకాయలపాటి సుబ్బారావు, ఈరపనేని వాసు,సూరిశెట్టి శ్రీనివాస రావు, షేక్ బాజీ,కొండల రాయుడు, సతీష్, గనిపిశేట్టి అయ్యప్ప,బోయపాటి సాంబశివరావు,ఈదల అనిల్‌కుమార్,నిమ్మల సాంబశివరావు, పెంవల్లి వెంకటరావు,పత్తిపాటి వేణు, బాబు,నాయకులు పాల్గొన్నారు.

గవినివారిపాలెంలో కొండయ్య ప్రచారం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో చీరాల నియోజకవర్గ తెదేపా,భాజపా, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి మద్దులూరి మాల కొండయ్య ప్రచారంలో జోరు పెంచారు. మండలంలోని గవినివారిపాలెం పంచాయితీలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. మండలంలోని దేవాంగపురి,సాల్మన్ సెంటర్ పంచాయితీల మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు.

- **మహిళా సదస్సు** : మండలంలోని ఈపురుపాలెం గాంధీ పార్కు వద్ద మహిళా సదస్సు నిర్వహించారు. రానున్న ఎన్నికలలో కూటమి అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.సి పంచుమర్తి అనూరాధ,డాక్టర్ సజ్జ హేమలత, తెన్నేటి శిరీష,తెన్నేటి రమ్య,శివ నారాయణి దేవి,తెదేపా, భాజపా,జనసేన పార్టీల మహిళా నాయకురాళ్ళు,కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బధిరుల ఆశ్రమ పాఠశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

విశాలాంధ్ర - బాపట్ల : మండలంలోని వెదుళ్ళపల్లి సమీపం జిబిసి రోడ్డు వెదుళ్ళపల్లి వంతెన దగ్గర ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికిగాను ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు ప్రిన్సిపాల్ బి.అరుణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బాల బాలికలకు ప్రత్యేకమైన హాస్టల్ ఉందని రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారు పాఠశాలలో ప్రవేశానికి అర్హులన్నారు. జూన్ 11వ తేదిలోగా ఆసక్తిగల బధిర (మూగ, చెవిటి) విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వివరాలకు సెల్ నెంబర్లు 9000013633, 9493447237లను సంప్రదించాలన్నారు.

గ్రామాల్లో రాజకీయ పార్టీలు ముమ్మరంగా ప్రచారం

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీ నేతలు పార్టీలకు సంబంధించిన మేనిఫెస్టోలతో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నా రు. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో పార్టీ కేడర్లు మంచి ఉత్సాహంతో ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాలలో రచ్చబండలు రాజకీయ నాయకుల సమావేశాలతో గ్రామాలు కళకళలాడుతున్నాయి. ఒకవైపు ప్రభుత్వ అధికారులు ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. రోజురోజుకు ఎన్నికల ప్రచారాలలో రాజకీయ పార్టీలు విస్తృతంగా ప్రచారాలు చేపట్టడంతో వాడవాడల ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుంది. పార్టీ అభ్యర్థుల ప్రచారాలు, పార్టీ కేడర్ బ్యాలెట్‌పై ఓటు వేసే విధానంపై డెమోలతో అవగాహన కల్గిస్తున్నారు.

FormatC-1

(For candidate to publish in News papers, TV)

This may be published in News papers and TV from the day following the last date for withdrawal of candidature and upto two days before the ate of poll

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of the candidate: **Kochara Vinaya Raju,** S/o Raju, 2-5-51/1, Murthy Rakshana Nagar, Bapatla Town Bapatla Disstrict

Name of Political Party: **Independent**

(Independent Candidates should write "Independent" here)

*Name of Election: **General Election to AP Assembly 2024**

Name of Constituency : **Bapatla Assembly Constituency**

I **Kochara Vinaya Raju,** an Independent candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A)Pending Criminal Cases

Sl. No	Name of Court	Case No and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief Description of offence(s)
1	AJCJ Bapatla	Cr.No.140/2020 17/07/2020	Pending	U/s 143, 341, 153A, 505, 188, r/w 149 IPC

(B)Details about cases of conviction for criminal offences

Sl. No	Name of Court & date(s)of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
1	NIL	NIL	NIL

కొండపి వైసీపీలో జోష్

- సురేష్ రాకతో ఒక్కతాటిపైకి నేతలు
- వైసీపీ క్యాడర్‌లో కొత్త ఉత్సాహం

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : కొండపి వైసీపీలో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. గతంలో గ్రూపుల బెడదతో ఎవరికి వారే అన్నట్టు ఉన్న వైసీపీ క్యాడర్ మంత్రి ఆదిమూలపు సురేష్ రాకతో నేతలంతా ఒక్కతాటిపైకి వచ్చారనటంలో ఎటువంటి సందేహం లేదు. పార్టీ నేతలను సమన్వయం చేసుకుపోవటంలో పురపాలక శాఖ మంత్రి, కొండపి వైసీపీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ సక్సెస్ అయ్యారని చెప్పవచ్చు. ఇంచార్జిగా నియమించబడ్డ రోజు నుంచే కొండపిలో మకాం వేసిన ఆయనను గ్రూపుల బెడద పై కొందరు బెదరగొట్టాలని చూశారు. కానీ మూడుసార్లు ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలిచిన తనకున్న అనుభవం, అణుకువ, తన ఓర్పును వినియోగిస్తూ వర్గ విబేధాలు ఉన్న నాయకులను పిలిపించుకొని అవసరమైతే వాళ్ళ ఇళ్లకు వెళ్లి మరీ మాట్లాడటం ప్రారంభించారు. వైసీపీ గెలుపుకు, జగనన్నను సీఎంగా చేసుకునేందుకు విబేధాలు పక్కనపెట్టాలని కోరారు. ఈ ప్రయత్నంలో ఇప్పటికే ఆయన ఈ విషయంలో సక్సెస్ అయ్యారని ప్రజలు చెప్పుకుంటున్నారు. మరోవైపు పల్లెపల్లెకు సురేషన్న పేరుతో చేపట్టిన ప్రచార కార్యక్రమం కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. పైగా ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే సురేష్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం కూడా ప్రజలను ఆలోచింపజేస్తోంది. అప్పటివరకు పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులను సీఎం వద్దకు తీసుకెళ్లి చెక్కులు తెచ్చి పంపిణీ చేశారు. సొంత ఖర్చుతో పలు గ్రావెల్ రోడ్ల నిర్మాణం, పాడైన బోర్ల మరమ్మతులు చేయించటం చూసిన ప్రజలు సురేష్ పై ప్రశం సలు కురిపిస్తున్నారు. మొత్తానికి వైసీపీ క్యాడర్ మొత్తం ఈసారి కొండపిలో వైసీపీ గెలుపు తధ్యం అని ధీమా వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అంతర్గత విభేదాలతో ఇప్పటికే నష్టపోయామని భావించిన నేతలు సర్దుకుపోయి పార్టీ అభ్యర్థి సురేష్ విజయం కోసం కృషి చేస్తున్నారు. మొత్తానికి సురేష్ రాకతో కొండేపి లో వైసీపీ క్యాడర్ కు కొత్త ఉత్సహాన్ని తెచ్చింది.

టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు

విశాలాంధ్ర-పామూరు : మండలంలో వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలోకి భారీగా వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎన్డీఏ కూటమి కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మీద ఉన్న నమ్మకముతోను, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్న భావనతోను మండలంలో టిడిపి లోకి అన్ని వర్గాల ప్రజలు క్యూ పెట్టారు. ఈపాటికే వగ్గంపల్లి, చట్టుమదుగు, చిలంకూర్, పడమర కట్టకిందపల్లి, తూర్పు కోడిగుడ్లపాడు గ్రామాల సర్పంచులు, పలువురు ఉప సర్పంచులు, అనేకమంది వార్డు సభ్యులు, పలువురు ఎంపీటీసీలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకొని ఉగ్ర నరసింహారెడ్డి గెలుపు కోసం కృషి చేస్తున్నారు. శుక్రవారం రాత్రి పట్టణానికి చెందిన ప్రజా వైద్యశాల అధినేత డాక్టర్ కోటపాటి కార్తీక్ బొట్లగూడూరు లోని తన వ్యవసాయ క్షేత్రంలో 75 కుటుంబాలతో కలిసి ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. శనివారం మరో డాక్టర్ కోటపాటి చరణ్‌తో పాటు 28 కుటుంబాలు టీడీపీలో చేరారు. అలాగే బుక్కాపురంనకు చెందిన మాజీ సర్పంచ్ ఓబయ్య కుమారుడు 18 కుటుంబాలతోనూ, మోపాడుకు చెందిన ఎనిమిది కుటుంబాలు ఉగ్ర సమక్షంలో టిడిపి లో చేగారు. కటిడిపి రాష్ట్ర కార్యదర్శి కోయపాటి జనార్దన్ రావు, టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, వివిధ ప్రతిబావంతుల రాష్ట్ర కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర చౌదరి, ఎంపీటీసీ బొల్ల నరసింహ రావు చౌదరి, కోట చిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సుప్రజా రెడ్డి ఇంటింటి ప్రచారం ముమ్మరం

విశాలాంధ్ర-సింగరాయకొండ : ఊళ్ళపాలెం గ్రామంలో గత మూడు రోజుల నుండి సుప్రజారెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొని జగన్మోహన్ రెడ్డి చేసిన మంచిని సంక్షేమ పథకాలను వివరిస్తూ కొండేపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సురేష్‌ను ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాకనాటి సుబ్బారెడ్డి వెంకారెడ్డి పివీ రెడ్డి లక్ష్మీనారాయణ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండలంలోని సుద్దకురవ తండాకు చెందిన 15 వైసిపి కుటుంబాలు శనివారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బూదాల అజీతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి అజీతారావు పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో తగిన గుర్తింపు, గౌరవం లభిస్తుందని ఆమె వారికి భరోసా కల్పించారు. కాంగ్రెస్ పార్టీలో చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకుంటుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

రాష్ట్రం బాగుండాలంటే మళ్లీ జగన్ సీఎం కావాలి

విశాలాంధ్ర-సింగరాయకొండ : స్థానిక వైఎస్‌ఆర్సీపీ కార్యాలయంలో కొండపి నియోజకవర్గం స్థాయి ఎమ్మార్పీఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కోటి మాదిగ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రానికి జగన్మోహన్‌రెడ్డి ఎంతో అవసరమని ఆయనను గెలిపించుకుంటే పేదలకు మేలు జరుగుతుందని అన్నారు. మంత్రి కొండేపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సురేష్ గెలిపించి జగన్మోహన్ రెడ్డికి గిఫ్టుగా ఇద్దామని అన్నారు. గెలుపుకు ప్రతీ ఒక్క మాదిగ ఉపకులాల ప్రజలు ఓట్లు వేసి అఖండ మెజారిటితో గెలిపించాలని అలాగే ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని కూడా ఫ్యాన్ గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రావినూతల వెంకటేష్, సూరపొగు మొజెస్, ముట్లూరు మోజేశ్,మాధవ రావు,రజనీ కాంత్, భాస్కర్, దావీదు,వినోద్,మనోహర్, యశ్వంత్, రోహిత్, సుభాష్, సునీల్, చక్రి,రాజేష్, తిమోతి,నరేష్, రింకు, పాల్, అభిలాష్, అజయ్, హనొక్, జక్రయ్య, అశోక్, శివ, తదితరులు పాల్గొన్నారు.

యువత భవిష్యత్తు టీడీపీతోనే సాధ్యం: ఉగ్ర

విశాలాంధ్ర-కనిగిరి : యువత భవిష్యత్తు టీడీపీ తోనే సాధ్యమని కనిగిరి ఎన్డీయే కూటమి అభ్యర్థి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం 10వ వార్డు పాతూరు నాగ యాదవ్ ఆధ్వర్యంలో మాజీ వాలంటీర్ మల్లాల సాయి కుమార్ గౌడ్ వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ బిసిల సంక్షేమం టీడీపీ ప్రభుత్వంతోనే జరుగుతుందన్నారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, నాగ యాదవ్, భార్గవ్ వున్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్

విశాలాంధ్ర-కొండేపి : ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పసుమతి సుధాకర్ దూసుకుపోతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వంలో చేసిన అవినీతి ఆరోపణలు ఎత్తిచూపుతూ ప్రజలలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేస్తూ కొండేపి ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి ఈదా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశాన్ని మోడీ హయాంలో అనిల్ అంబానికి తాకట్టు పెడుతున్నాడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కేజీ మస్తాన్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి చేసిన అవినీతి ఆరోపణలు ఎత్తి చూపి ప్రజలకు వివరించారు. కొండేపి నియోజకవర్గ కార్యదర్శి కే వీరారెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వంలో అంతా అవినీతి జరుగుతుందని ప్రైవేట్ పరం చేస్తున్నాడని తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి సుధాకర్‌ను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి లక్ష్మి, ఆరు మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల సంక్షేమం జగనన్నతో సాధ్యం: బూచేపల్లి

విశాలాంధ్ర-ముండ్లమూరు : బడుగు బలహీన వర్గాల, అగ్రవర్ణ పేదల సంక్షేమం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని దర్శి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని బృందావనం, బంగారమ్మ గుట్ట, తండా, ఎస్సీ కాలనీ, పులిపాడు, ఉలగల గ్రామాలలో శనివారం మన ఊరికి మన శివన్న ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని మహిళలు పూలు చల్లుతూ హారతులతో ఘన స్వాగతం పలికారు. పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రచార రథంపై నుంచి బూచేపల్లి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్న మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. చంద్రబాబు నాయుడు గతంలో ఇచ్చిన 600 హామీలను నెరవేర్చకుండా మరోసారి తాను ఎలాగూ గెలవలేనని గ్రహించి అడ్డగోలుగా అమలు కానీ హామీలను ఇస్తున్నారన్నారు. ఓటమి భయంతోనే రాష్ట్ర చరిత్రలో మొదటిసారిగా ప్రతిపక్షాలు అన్ని ఏకమైనట్లు తెలిపారు. టీడీపీ అభ్యర్థులకు ఓటుతో బుద్ధి చెప్పాలని బూచేపల్లి పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో ప్రతిసారి మోసపో హామీలు ఇచ్చే చంద్రబాబు మాయమాటలు నమ్మి రైతుల మహిళలు మోసపోవద్దన్నారు. చంద్రబాబు నాయుడు వాలంటీర్ల వ్యవస్థపై కుట్రపన్ని అవ్వ తాతలకు అందే పెన్షన్ను ఇంటికి అందకుండా కుటిల రాజకీయాలు చేశారన్నారు. రానున్న ఎన్నికలలో అవ్వ తాతలే ఓటుతో చంద్రబాబుకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. 20 ఏళ్లుగా బూచేపల్లి కుటుంబం ప్రజల మధ్య ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి కే వెంకటరత్నం, కాపా నరసింహారెడ్డి, ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానంద రెడ్డి, జడ్పిటిసి తాతపూడి మోజేష్ రత్నం రాజు, వైస్ ఎంపీపీ వేముల పద్మావతి జానకి రామయ్య, వైస్ ఎంపీపీ బంక రమణమ్మ నాగిరెడ్డి, జే సి ఎస్ కన్వీనర్ మేడికొండ జయంతి, మాజీ మండల కన్వీనర్ సూది దేవర అంజయ్య, జిల్లా సర్పంచ్ల సంఘం మాజీ ఉపాధ్యక్షుడు చింతా శ్రీనివాస్ రెడ్డి, పసుపు గళ్ళు ఉపసర్పంచ్ బిజ్జం జ్యోతి కృష్ణారెడ్డి, ఆంజనేయ డైరీ ఎండి ఎనుముల శ్రీనివాస్ రెడ్డి ఆదర్శ పాఠశాల చైర్మన్ బిజ్జం సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

Format C-1

(for the candidate to publish in the Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No 536 of 2011 (Public Interest Foundation & others Vs. Union of India & Anr.)

Name and address of The Candidate - **CHEVIREDDY BHASKAR REDDY, Old D. No. 1-04, New Door No. 1-32, Thummalagunta Village & Post, Tirupati Rural Mandal, Tirupati District, Andhra Pradesh - 517502**

Name of Political Party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY (YSRCP)**

Name of the Election: **GENERAL ELECTIONS TO HOUSE OF THE PEOPLE (LOK SABHA)**

Name of the Constituency: **16- ONGOLE PARLIAMENTARY CONSTITUENCY**

I, Cheviréddy Bhaskar Reddy (name of candidate), a candidate for the above mentioned election, declare for public information and following details about my criminal antecedents.

(A) Pending Criminal Cases

Sl. No	Name of the Court	Case No & Dated	Status of Case(s)	Section(s) of Acts concerned and brief description off offence(s)
1	Judicial Megistrate of 1st class Court, Markapur	FIR No.70 /2024 Yerragonda palem, Prakasam District, A.P.	Investigation Pending	U/s. 171H, 171F IPC, 155 CRPC Case is registered based on report of one M. Subba Reddy, FST team IB unlawfully assembly and conducting the LED screen behind the stage also prepared Non-Veg meals approximately 1500 - 2000 persons without having any permission.
2	Judicial Megistrate of 1st Class Court, Markapur	FIR No.99 /2024 Markapur Town P.S., Prakasam District, A.P.	Investigation Pending	U/s. 171F, 171H IPC, 155 2CRPC This is a Crime which was registered based on the report of Sri E. Kiran, Municipal Commissioner, Markapur, Municipality for introduction of Cheriveddy Bhaskar Reddy by the Anna Venkata Rambabu candidate contesting from Markapur. Distributed a Petrol Coupons to Bike Riders, allowing unlimited vehicles to participate incurring unlimited expenditure, which is consider an inducement to Voters.
3	IIIrd AJFCM Tirupati, Tirupati District	FIR No.68 /2019 M.R.Palli P.S.,Tirupati Tirupati District,	Charge Sheet not yet filed	U/s. 341 R/w 34 IPC. The crime is registered by the M.R. Palli P.S. alleging for myself and others went to the Police Station, Tirupati on 6-2- 2019 at about 9.00 PM and wrongfully restrained the vehicle traffic by demanding the Police to register
4	IIIrd AJFCM Tirupati, Tirupati District	FIR No.66 /2019 M.R.Palli P.S.,Tirupati Tirupati District,	Charge Sheet not yet filed	U/s. 153, 341 R/w 34 IPC The case is registered based on the report given by one C. Vasanthamma working as Panchayath Secretary, Vedantha puram G.P. in which it was alleged that myself and others went to the Pasupu, Kumkuma and raised slogan against the Govern ment and intended to commit rioting and obstructed legitimate duties of Government Officials
5	IVth AJMFC Chittoor	FIR No.16 /2019, 2 Town P.S., Chittoor, Chittoor District, A.P.	Charge Sheet not yet filed	U/s. 143, 341, 353, 188, 149 IPC The case is registered on a report given by the S.I of Police, Chittor-2 Town P.S. alleging that myself and certain others formed unlawful assembly and staged Dharna on Bangalore - Chennai Road in front of DTC main gate and caused slogans again at Government and demanded to release of our followers and defined the orders of the compliment and thereby obstruction him and his staff members from discharging his legitimate duties.
6	IIIrd AJMFC Tirupati	FIR No.434 /2018, M.R.Palli P.S., Tirupati Chittoor District, A.P.	Charge Sheet not yet filed	Section 353, 448, 506, IPC R/w 34 IPC That based on the report of Dr. V. Damodar Naidu, Vice Chancellor, Acharya N.G. Ranga Agricultural University. The above crime was registered against me and others wherein it was alleged that we criminally trespassed into the meeting place and obstructing the complainant with direct consequences.
7	1st Additional Junior Civil Judge Court, Tirupati	FIR No.20 /2014, Gajula mandyam P.S.,Tirupati Tirupati District, A.P.	Case Pending before the Court	U/s. 143, 283, 341, 506, IPC R/w. 149 IPC The above case was registered against me and other based on the report given by K. Sainath, Circle Inspector, Renigunta Rural Circle wherein. It was allotted that myself and others formed an unlawful assembly and kept the vehicles on the road wrongfully kept the vehicle across the road wrongfully restrained convoy of Central Minister Jayaram Ramesh caused breach of peace and raised Jai Samaikya Andhra Slogans
8	IVth Additional District Judge Court, Tirupati Tirupati District, A.P.	FIR No.259 /2012, East P.S., Tirupati Urban, Tirupati District, A.P.	Case Pending before the Court	Section 147, 353, 341, R/w. 149 IPC The above case was registered against me basing on the report given K. Sainath, C.I. of Police on 24-12-2010 myself and other assaulted the Police Officers and try to stop the convoy of the Chief Minister of A.P. squatting on the road.
9	Special Judicial Megistrate Tirupati Tirupati District, A.P.	FIR No.109 /2012, Chandragiri P.S., Tirupati Tirupati District, A.P.	Case Pending before the Court	STC No. 838/2015 The above crime is registered against me and others based on report given by one M. Guruswamy, Police Officer, Chandragiri P.S. alleging that myself and other staged Dharna near the Clock Tower Junction, Chandragiri on 07-07-2012 protesting about the water supply to Chandragiri Town and obstructed the vehicular movement
10	IVth ADJ cum S.C., S.T. Court Tirupati	FIR No.27 /2009, M.R.Palli P.S., Tirupati Tirupati District, A.P.	Case Pending before the Court	Special S.C. No. 10/2020 The crime is registered based on the report of one B. Rajini Kumari where in it was alleged that on 02-02-2009 at Thummalagunta Village, myself and others occupied the burial ground by Harijan of Thummalagunta and threatened them with dire consequence.
11	Special Judicial IInd Class Megistrate Tirupati Tirupati District, A.P.	FIR No.261 /2012, M.R.Palli P.S., Tirupati Tirupati District, A.P.	Case Pending before the Court	S.T.C. No. 327/2013 This is a crime which was registered based on the report of S.I of M.R.Palli P.S. where in it was alleged that on 6-11- 2012 on the way to Kalyana Venkateswara Swamy Temple near Hathiramji Mutt Lands cross, Thummalagunta. I abstract the public by negligently parking one unnumbered water tank of Tractor and Trailor of Tractor bearing registration No. AP03W-3150.

(Sd/- CHEVIREDDY BHASKAR REDDY)

16- ONGOLE PARLIAMENTARY CONSTITUENCY

ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు రావాలంటే సీఎంగా జగన్ కావాలి : కోన వెంకట్

విశాలాంధ్ర - కర్లపాలెం : పేద,బడుగు బలహీన వర్గాలకు ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు అందాలంటే మరలా సీఎంగా జగన్మోహన్ రెడ్డి రావాలని ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్ తెలిపారు.మండలంలోని శీలంవారి పాలెంలో శనివారం ఆయన ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికే ఆదర్శమైన వాలంటరీ వ్యవస్థను తీసుకొని వచ్చి పేదవారికి సంక్షేమ ఫలాలను గడప వద్దకే పంపించారని ఇది ఎంతో ఆదర్శవంతమైన పాలన అన్నారు.లంచాలకు తావు లేకుండా నేరుగా లబ్ధిదారుల అకౌంట్‌కు నగదును జమచేసి ఎంతో పారదర్శకమైన పరిపాలనా అందించారన్నారు.నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ జిల్లా కేంద్రంగా రూపొందించి ఒక జిల్లా కేంద్రానికి కావలసిన అన్ని రంగులను ఏర్పాటు చేస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతిని మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను వేడుకున్నారు.ఆయన వెంట సర్పంచ్ నాగాంజనేయులు,మండల సచివాల యాల కన్వీనర్ వెంకటేశ్వర రెడ్డి, వీరారెడ్డి, మోహన్ రెడ్డి, బెనర్జీ పాల్గొన్నారు.

గ్రంథాలయాల సేవలు విస్తృతం చేయాలి

విశాలాంధ్ర- కొల్లూరు : గ్రంథాలయ సేవలను విస్తృత చేయాలని ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి. సుబ్బరత్నమ్మ అన్నారు. శనివారం కొల్లూరు శాఖా గ్రంథాలయాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రంథాలయంలో సభ్యత్వ నమోదు ప్రక్రియ చేపట్టి ఎక్కువ మందితో సభ్యత్వాలు స్వీకరించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థులతోపాటు, గ్రామంలోని వ్యక్తులు, నిరుద్యోగులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం ఆమె గ్రంథాలయ రికార్డులను పరిశీలించి గ్రంథాలయాధికారి వై. రాంబాబుకు పలు సూచనలు చేశారు.

నమూనా ఈవీఎంతో టీడీపీ ప్రచారం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులోని టీడీపీ నాయకులు కార్యకర్తలు శనివారం ఇంటింటికి తిరిగి ప్రజలకు నమూనా ఈవీఎం మిషన్లు చూపిస్తూ ఓటు ఎలా వినియోగించుకోవాలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తెలుగు యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలందరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు నిలిచి చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోండి

- పామూరు సీఐ రామా నాయక్

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఓటు హక్కును నిజాయితీగా నిర్భయంగా, ధైర్యంగా వినియోగించుకోవాలని పామూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎం రామానాయక్ సూచించారు. శనివారం మండలంలోని పెదగోగులపల్లి, వెంగనగుంట పంచాయితీల్లో కేంద్ర సీఆర్‌పిఎఫ్ బలగాలతో ప్రధాన వీధుల గుండా పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా పెదగోగులపల్లి పంచాయితీ కార్యాలయ ఆవరణంలో సీఐ రామానాయక్ మాట్లాడుతూ రేపు జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని అన్నారు. గ్రామాల్లో ఎటువంటి తగాదాలు, గొడవలు సృష్టించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టకుండా ప్రశాంతంగా వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ ప్రేమ్‌కుమార్, సీఆర్‌పిఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ దుష్ప్రచారాలని నమ్మొద్దు

- ముస్లిం మైనార్టీల అండగా టీడీపీ

- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

విశాలాంధ్ర - మార్టూరు : ముస్లిం మైనారిటీవర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రజా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మైనారిటీ వర్గాలను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత తనదేనని తెలుగుదేశం,జనసేన,బిజెపి ప్రజా కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు.శనివారం ఏలూరి క్యాంప్ కార్యాలయంలో మీట్ విత్ ఏలూరి కార్యక్రమానికి ఇంకొల్లు గ్రామానికి చెందిన ముస్లిం యువత హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ బిజెపి,జనసేన,తెదేపా కూటమి అధికారంలోకి వస్తే ముస్లిం మైనారిటీ వర్గాలపై దాడులు జరుగుతాయని ముస్లిం మైనారిటీలకు ఉన్న 4శాతం రిజర్వేషన్ ఎత్తివేస్తారని మసీదులు ఈద్గాలపై దాడులు చేస్తారని వైసీపీ దుష్ప్రచారం చేస్తుందని మండిపడ్డారు.వైసీపీ తప్పుడు ప్రచారాలను ముస్లిం మైనార్టీ సోదరులు నమ్మొద్దన్నారు.గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో ముస్లిం మైనారిటీ వర్గాల 4శాతం రిజర్వేషన్ పై ఢిల్లీలో పోరాడి మరీ చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీది ముస్లిం మైనారిటీ సోదరులు హక్కులను సాధించారన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముస్లిం మైనారిటీలకు షాదీ ఖానాలు బరియల్ గ్రౌండ్స్ అభివృద్ధి చేస్తామని తెలిపారు.గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు ముస్లిం మైనారిటీ లకు సంక్షేమ పథకాలు దుల్హన్ పథకం కింద రూ.50,000లు ఇచ్చి ప్రోత్సహించామని గుర్తుచేశారు. రూ.86 కోట్లతో పాత మద్రాసు రోడ్డుని ఐదు నెలల్లో అభివృద్ధి చేయాల్సింది ఐదు సంవత్సరాలైనా చేయలేకపోయారన్నారు.ఇల్లు లేని ముస్లిం మైనారిటీలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్ళు కట్టిస్తామన్నారు. ఇంకొల్లులో ఆటోనగర్‌ని ఏర్పాటు చేయిస్తాం,గ్రామంలో రోడ్లు డ్రైనేజీ త్రాగునీటి సమస్యలు వందశాతం పూర్తి చేస్తామన్నారు.ముస్లిం మైనారిటీ యువత బాధ్యతగా తీసుకొని బిజెపి,జనసేన,తెదేపా కూటమిని అధికారంలోకి తీసుకురావాలన్నారు. నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి అయిన తనను లోక్‌సభ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ని తమ అమూల్యమైన ఓటుతో సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ముస్లిం మైనారిటీ నాయకులు ఎంపీటీసీ ఆయేషా బుడే, మస్తాన్, ఆరిఫ్,మాభాష, బాబర్, జనసేన నాయకులు ఇంతియాజ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు

విశాలాంధ్ర - చీరాల : రానున్న సార్వత్రిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ఎన్డీయే కూటమి అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య పావులు కదుపుతున్నారు.ఎన్నికల ప్రచారం ఒకవైపు చేస్తునే మరోవైపు వైసీపీలో ఉన్న అసంతృప్తి నాయకులను టీడీపీలోకి చేరుస్తున్నారు.శనివారం కొండయ్య వ్యూహాత్మకంగా ఓడరేవు గ్రామపంచాయతీలోని వైఎస్సార్సీపీ పార్టీ నాయకులైన పిక్కి నారాయణ,నర్రా బ్రహ్మయ్య,మారుబోయిన ప్రేమ్‌చంద్ రెడ్డి,వడ్లమూడి సుబ్బారావు, మారు బోయిన ఏడుకొండల రెడ్డి,పిక్కి రాంబాబుల ఆధ్వర్యంలో వడరేవు గ్రామ పంచాయతీలోని షుమారు 600కు పైగా కుటుంబాలు 50 ఆటోల్లో తెదేపా కార్యాలయానికి తరలివచ్చి తెలుగుదేశం పార్టీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్యా నాయకత్వాన్ని బలపరుస్తూ తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని, ఎమ్మెల్యేగా చీరాలను అభివృద్ధి చేస్తానన్నారు.చీరాల ఓడరేవును పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దుతానని ప్రజలందరి సహకారంతో చీరాలలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా పరిపాలన సాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు మహేంద్ర నాథ్,గౌరీ అమర్నాథ్,వాడరేవు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.త

అంధకారంలో కొమరోలు

విశాలాంధ్ర-కొమరోలు : గురువారం రాత్రి 11 గంటల నుండి కొమరోలు పట్టణం అంధకారంలో ఉంది. దాదాపు సగానికి పైగా గ్రామం అంధకారంలో ఉండటంతో ప్రజలు జాగారం చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. అసలే ఎండాకాలం.. దానికి తోడు తీవ్ర వడగాలులు.. రాత్రులు సైతం వేడి గాలులు, ఉక్క పోతతో ఇబ్బందులు పడుతున్న వైనం.. అధికారులు మాత్రం ఇప్పటి వరకు స్పందించలేదు.. కరెంట్ ఎప్పుడు వస్తుందో అని కరెంట్ కొరకు ప్రజలు ఎదురు చూస్తున్నారు.

సామాన్యులు రాజకీయాల్లోకి రావాలంటే

వైసీపీ అధికారంలోకి రావాలి

- ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయేల్

విశాలాంధ్ర - చీరాల : రాజ్యాంగ ఫలాలు అట్టడుగువర్గాల ప్రజలకు అందాలన్న సామాన్యులు రాజకీయాలలోకి రావాలన్న మళ్ళీ వైసీపీ అధికారంలోకి రావాలని శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయేల్ అన్నారు.శనివారం చీరాల గోళీ సదాశివ కళ్యాణ మండపంలో జరిగిన విలేకర్ల సమావేశంలో బొమ్మి ఇజ్రాయేల్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ స్ఫూర్తి అట్టడుగు వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందేలా గత ఐదేళ్ల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన చేశారన్నారు. సామాన్యుడిని సైతం పార్లమెంటులో ప్రధాని పక్కన కూర్చోబెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డిదని,దళారి వ్యవస్థ లేకుండా లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు అందించారన్నారు. సామా న్యులు రాజకీయాలలో రాణించాలంటే వైఎస్ ఆర్సీపీ అధికారంలోకి రావాలని బాపట్ల ఎంపీ నందిగం సురేష్ ఎలా సామాన్యుడిని జగన్ ఎంపీని చేశారన్నారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు సంక్షేమ రథసారథి జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎలమర్తి మధు,ఎస్. సుధాకర్, ఉసిరిపాటిబుజ్జి,టి.రాంబాబు,దుడ్డు ఈశ్వర్, చెన్నయ్య, పిడతలఅభి షేక్,బి. నాగభూషణం ,శిఖ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రూ.1.10 లక్షలు నగదు పట్టివేత

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని అల్లినగరం చెక్ పోస్టు వద్ద రూ.1.10 లక్షల నగదును పట్టుకున్నట్లు కొమరోలు ఎస్సై మధుసూదన్‌రావు తెలిపారు. అల్లినగరం చెక్ పోస్టు వద్ద ఎస్సై మధుసూదన్ రావు వాహనాలను తనిఖీ చేస్తున్న నేపథ్యంలో ఓ వాహనంలో రూ.1.10 లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నట్లుగా తెలిపారు. ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో నగదును ఎన్నికల కమిషన్కు అప్పగిస్తున్నట్లుగా వెల్లడించారు.

మింగినపల్లిలో రవిరెడ్డి ప్రచారం

విశాలాంధ్ర-సింగరాయకొండ : మండలంలోని బింగినపల్లి పంచాయతీలో ఇంటింటి ప్రచారంలో రవి రెడ్డి భార్య నాగమణి గడపగడపకు తిరుగుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ జగన్మోహన్ రెడ్డికి మళ్ళీ ఓటు వేయాలని ప్రార్థిస్తూ కొండెపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సురేష్‌ను ఒంగోలు భాస్కర్ రెడ్డి గెలిపించాలని అభ్యర్థించారు.

గడపగడపకు వైసీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని ఆవుల మంద గ్రామ పంచాయితీలో జగన్ కోసం సిద్ధం గడప గడపకు ఎన్నికల ప్రచారం శనివారం నిర్వహించారు. దరిశి వైసీపీ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మండలం ప్రచార కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని ఆవుల మంద గ్రామపంచాయతీ పరిధిలో రామాంజనేయ కాలనీ నాంచారపురం ముట్ల గంగవరం ప్రతిజ్ఞపురి కాలనీ ఉదయం గడపగడపకు తిరుగుతూ సంక్షేమ పథకాలు గురించి వివరించి ఓట్లు అభ్యర్థించారు. అలాగే కల్లూరు పంచాయతీలోని గుట్టమీద పల్లె గ్రామాలలో గడపగడపకు తిరిగి ఓట్ల అభ్యర్థించారు. మేరువ సుబ్బారెడ్డి ఎంపీటీసీ బుల్ల వెంకట నరసయ్య సంతోష్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతోనే ఆర్థికాభివృద్ధి

- మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాలకు సీఎం జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్లుగా అమలు చేసిన సంక్షేమ పథకాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందాయని కనిగిరి మాజీ ఎమ్మెల్యే వైసీపీ నాయకులు కదిరి బాబురావు అన్నారు. శనివారం సీఎస్ పురం మండలం లోని అంబవరం, కొత్తపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఐదేళ్లుగా గ్రామాల్లో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాల వైసీపీ కరపత్రాలు పంపిణి చేసారు. ఈ సందర్భంగా కదిరి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్ వంటి భవనాలు నిర్మించి ఇంటివద్దకు పాలన అందించిన ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని పేర్కొన్నారు. గ్రామాల్లో సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే తిరిగి జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్య మంత్రి చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. విబైలు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నుండి జామకాల అనిల్ మరియు 10 కుటుంబాలు కదిరి బాబురావు సమక్షంలో వైసీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు, జడ్పిటీసి సభ్యులు మేకల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు బి వెంకటయ్య, వైస్ ఎంపీపీ డి ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పి టీసి కమ్మనేతి సుబ్బమ్మ, ముత్యాల నారాయణరెడ్డి, షేక్ బుజ్జి, పి మల్లిఖార్జునరెడ్డి, డి జయరెడ్డి, భూమి రెడ్డి వెంకటరెడ్డి, బొట్లా చిరంజీవి, అద్దంకి రమణయ్య, సిద్దు వెంకటారెడ్డి, మితికాల గురవయ్య, కత్తులపల్లి రమణారెడ్డి, బైరెడ్డి తిరుపతిరెడ్డి ముడిమాల నారాయణరెడ్డి, బత్తుల శ్రీను, నల్లి నరసింహులు, బసివి శేఖర్, షేక్ గౌస్, పి సుబ్బరామయ్య, ఫక్రుద్దీన్, పులి మాల్యాద్రి, బి రమణయ్య, టి అశోక్, చోడా సుధాకర్‌రెడ్డి, ఇండ్లా బాలయ్య, ఎస్ ఎస్ వాసు, జి రమేష్, ఎం శ్రీను, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

మా నాన్నను గెలిపించండి

- కందుల కుమార్తె నందిని ప్రచారం

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కందుల నారాయ ణరెడ్డి, ఎంపీ అభ్యర్థి మా గుంట శ్రీనివాసరెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలి పించాలని కందుల నారాయ ణరెడ్డి కుమార్తె నందినిరెడ్డి ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె శనివారం కొనకనమిట్ల మండలంలోని వాగుమడుగు గ్రామంలో విస్తృతంగా పర్యటించి ఓటర్లను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీతి, నిజాయితీతో నిబద్ధతతో ప్రజలకు సేవ చేస్తున్న మా నాన్న కందుల నారాయణరెడ్డి ఎన్నికల్లో గెలిస్తే నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తారని అన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే వెనుకబడిన మార్కాపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించడంతో పాటు పశ్చిమ ప్రకాశం చిరకాల కోరిక అయిన పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తి చేసి నాలుగున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందని అన్నారు. గత ఐదు సంవత్సరాల వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో సంక్షోభంలోకి కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులైన మాగుంట శ్రీనివాసరెడ్డి, కందుల నారాయణరెడ్డిలను గెలిపించే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని కందుల నందినరెడ్డి ఓటర్లను కోరారు.

టీడీపీలోకి సాగుతున్న వలసల వెల్లువ

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి తెలుగుదేశం పార్టీ లోకి వలసల వెల్లువ జోరుగా సాగుతుంది. టీడీపీ అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పదుల సంఖ్యలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకొస్తే అమలు చేసే సంక్షేమ పథకాలను ఆకర్షితులై కనిగిరి నియోజకవర్గ అబివృద్ధికి బాసటగా నిలవాలని నాయకులు, కార్యకర్తలు ఉగ్రకి మద్దతు ఇస్తున్నారు. శనివారం కనిగిరి మంగళ మాన్యం నుంచి 21 కుటుంబాలు, మున్సిపాలిటీ లోని 11వ వార్డులో 27 కు టుంబాలు వైసీపీని వేడి తెదేపాలో చేరాయి. స్థానిక నాయకులతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీతోనే యాదవుల అభివృద్ధి సాధ్యం

- బాలినేని గెలుపును కాంక్షిస్తూ విస్తృత ప్రచారం
- ప్రత్యేక కరపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-ఒంగోలు : వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే యాదవుల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ నగర అధ్యక్షులు కటారి శంకర్, యాదవ సామాజికవర్గం రాష్ట్ర మహిళా నాయకురాలు రావులపల్లి ధనలక్ష్మి యాదవ్ పేర్కొన్నారు. ఒంగోలు వైసీపీ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి గెలుపును కాంక్షిస్తూ గత ఐదేళ్లలో యాదవ సంక్షేమానికి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, చేసిన ప్రయోజనాలతో కూడిన కరపత్రాన్ని ముద్రించి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో యాదవులకు కమ్యూనిటీ హాలుకు సంబంధించిన స్థలంతో పాటు పలు కార్పొరేషన్ డైరెక్టర్, చైర్మన్ పదవులు గతంలో జిల్లా పరిషత్ చైర్మన్ పదవులు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే రాజకీయంగా యాదవులకు అనేక పదవులు వస్తాయని, ఆర్థిక అభివృద్ధి చేకూరుతుందని వారు తెలిపారు. ఒంగోలులో బాలినేని శ్రీనివాసరెడ్డి యాదవ సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని అన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో బాలినేని గెలుపును కాంక్షిస్తూ గత ఐదేళ్లలో జరిగిన సంక్షేమాన్ని వివరిస్తూ కరపత్రాలను నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు, డివిజన్‌లో యాదవులకు పంపిణీ చేసి వివ రిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సాంస్కృతిక విభాగం జోనల్ ఇన్‌చార్జి బొట్లా సుబ్బారావు, బీసీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చావలి శివ, శ్రీకృష్ణ ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుల కోటియాదవ్, పటాపంచుల అశోక్, ప్రసాద్, గాజుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బందికి వసతులు కల్పించాలి

- టీచర్స్ గిల్డ్ వినతి

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లాలలో ఎన్నికలల విధులకు హాజరవుతున్న సిబ్బందికి ప్రస్తుత వేసవికాలం దృష్ట్యా మే 12 జిల్లా హెడ్ క్వార్టర్ నుంచి అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు బస్సులు వసతి కల్పించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే వెంకట్రావు, సిహెచ్ ప్రభాకర్‌రెడ్డి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 5 గంటల నుంచి 7 గంటల వరకు ఎర్ర గొండపాలెం నుంచి ఒంగోలుకు ఒంగోలు నుంచి దర్శి కనిగిరి మార్కాపురం గిద్దలూరు ఎర్రగొండ పాలెం నియోజకవర్గాలకు పోలింగ్ సిబ్బందికి తప్పనిసరిగా బస్సు వసతి కల్పించాలని, ఎన్నికల అధికారులు 12వ తేదీ నియోజ కవర్గ కేంద్రాలలో పోలింగ్ సి బ్బందికి భోజన వసతి తప్పనిసరిగా కల్పించాలని కోరారు.

విధ్వంసక పాలనను తరిమికొట్టాలి

- ఎన్డీఏ కూటమి అభ్యర్థిలను గెలిపించండి
- టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోతపాటి

విశాలాంధ్ర-పామూరు : బ్రిటిష్ పాలనకు వ్యతరేకంగా పోరాడి స్వాతంత్ర్యం పొందినట్లుగా వైసిపి అవినీతి, అరాచక, విధ్వంసక పాలనను ఓటు అనే ఆయుధంతో తరిమికొట్టాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని బోట్లగూడూరు పంచాయతీ కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల వైకాపా పాలనలో ప్రభుత్వ ఆస్తులను తాకట్టుపెట్టి, సంక్షేమం మాటున దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు. కొత్తగా ల్యాండ్ టైటిల్ యాక్ట్ అమలుచేసి అందరి భూములు తాకట్టు పెట్టేందుకు జగన్మోహన్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

అంతేకాకుండా వైకాపా నాయకులు సామాన్యులను బెదిరించడం, భూములు ఆక్రమించడం, అవినీతికి పాల్పడటం జరుగుతున్నాయని అన్నారు. మే 13 జరుగునున్న సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా రాష్ట్ర ప్రజలకు ఉందన్నారు.

ఎన్డీఏ కూటమి కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు లకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జనార్దన్ రావు కోరారు.

అశోక్‌రెడ్డి సతీమణి పుష్పలీల ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని ముండ్ల పాడు పంచాయ తీలోని బురుజుపల్లె గ్రామంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి సతీమణి పుష్పలీల ఎన్ని కల ప్రచారం నిర్వ హించారు. ఈ సంద ర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ గిద్దలూరు ఎన్ డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న ముత్తుముల అశోక్‌రెడ్డికి మరియు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాగుంట శ్రీనివాసరెడ్డికి సైకిల్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గతంలో తెలుగుదేశం హయాంలో అశోక్‌రెడ్డి కృషితో గ్రామాల్లో ఎంతో అభివృద్ధి జరిగిందని, నియోజకవర్గంలో మరింత అభివృద్ధి జరగాలంటే ఎన్డీయే కూటమికి మద్దతుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏకలవ్య మోడల్ స్కూల్‌లో ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని తిమ్మాపురం గ్రామంలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కళాశాల నందు 2024-2025 విద్యా సంవత్సరమునకు గాను పెద్ద దోర్నాలలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కళాశాలలో వివిధ గ్రూపుల్లో (ఎంపీసీ) బైపిసి (హెచ్ఈసీ) గ్రూపుల్లో మిగిలిపోయి ఖాళీగా ఉన్న (సీబీఎస్ఈ) విధానంలో 11వ తరగతి విద్యార్థుల ప్రవేశమునకు గాను 2023 - 24 విద్యా సంవత్సరం మార్చి 2024లో ఎస్ ఎస్ సి పాసైన గిరిజన విద్యార్థుల నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను నమోదు చేసుకోవాలని ఏకలవ్య మోడల్ స్కూల్ కళాశాల ప్రిన్సిపాల్ శ్యామియాల్ జోబు తెలిపారు. ఇతర సందేహాల కొరకు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపాల్ సామ్యూల్ జోబును సంప్రదించగలరు. 03.05.2024 నుండి 18.05.2024 వరకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతుంది. ఈ సదావకాశాన్ని సద్వినియోగపరుచుకోగలరని ఐటీడీఏ పీవో రవీంద్రారెడ్డి, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపల్ సామ్యూల్ జోబ్ తెలియజేశారు.

కాంగ్రెస్‌తోనే దేశం అభివృద్ధి సాధ్యం

- దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జేవీ ప్రభాకరరావు

విశాలాంధ్ర - చీరాల : దేశం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని,ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని అధికారంలోకి వచ్చిన బీజేపీ ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందో ప్రజలు ఆలోచించాలని,ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లోని వైసీపీ,టీడీపీలు రాష్ట్రానికి ఏం మంచి చేశామో చెప్పకుండా ఒకరినొకరు దూషించుకుంటున్నారని,రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జేవీ ప్రభాకరరావు అన్నారు.శనివారం చీరాల ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి బత్తుల శామ్యూల్ అధ్యక్షతన విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జేవీ ప్రభాకరరావు మాట్లాడుతూ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని అధికారంలోకి వచ్చిన బీజేపీ ఎన్ని కోట్ల ఉద్యోగాలు ఇచ్చిందో ప్రజలు ఆలోచించాలన్నారు.రాజధాని శంకుస్థాపనకు వచ్చి కనీసం రాష్ట్రానికి అవసరమైన వసతులకు ఎటువంటి హామీలు ఇవ్వకుండా వెళ్లిన ప్రధాని నరేంద్రమోడీ అని అన్నారు.రాష్ట్రం విడిపోయాక రాజధాని ఏర్పాటుకు నిధులు కేటాయించలేదని,పోలవరం నిర్మాణానికి నిధులు కేటాయించలేదని, ఎస్సీ,సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించి,ఎస్సీ, ఎస్టీ,బ్యాక్ లాగ్ ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగితను పెంచారన్నారు.మళ్లీ అధికారంలోకి వస్తేరాజ్యాంగాన్ని మారుస్తామని బాహాటంగానే బీజేపీ నేతలు చెబుతున్నారని మను సిద్ధాంతాన్ని అమలుచేయడం బీజేపీ ఎజెండా అని అన్నారు.దేశాన్ని అభివృద్ధి వైపు కాకుండా అంధ యుగానికి తీసుకెళ్తున్న ఇలాంటి పాలకులని,వీరికి మద్దతు ఇచ్చే స్థానిక పార్టీలను ఇంటికి పంపే సమయం ఆసన్నమైందని ప్రజల హక్కులను కాపాడే ఇండియా కూటమికి ఓటు వెయ్యాలని సూచించారు.ఇండియా కూటమి అభ్యర్థులైన ఆమంచి కృష్ణమోహన్,జేడి శీలంకు ప్రజలు ఓట్లు వేసి రాజ్యాంగాన్ని రక్షించాల్సిన అవసరం ఉందని బీజేపీ లాంటి మతతత్వ పార్టీలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న టీడీపీ,వైసీపీలకు ఓట్లు వేయొద్దన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, బీసీ ఫెడరేషన్ నాయకులు ఊటుకూరి వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకులు కోల వీరాంజనేయులు,డి.హెచ్.పి.ఎస్ చీరాల నాయకులు దుడ్డు జోసెఫ్ పాల్గొన్నారు.

వ్యయ పరిమితిని దృష్టిలో పెట్టుకోవాలి

- జిల్లా ఎన్నికల వ్యయ నోడల్ అధికారి జి.హరికృష్ణ

విశాలాంధ్ర - బాపట్ల : సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్న అసెంబ్లీ అభ్యర్థుల ప్రచార వ్యయ పరిమితి రూ.40 లక్షలు,పార్లమెంట్ అభ్యర్థుల వ్యయ పరిమితి రూ.95 లక్షలకు మించరాదని జిల్లా ఎన్నికల వ్యయ నోడల్ అధికారి జి.హరికృష్ణ చెప్పారు.శనివారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల వారు ఓటర్ల విధులపై ప్రచురించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు.అభ్యర్థులు నామినేషన్ వేసిన దగ్గర నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు వారి ప్రచార వ్యయాన్ని పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.ఓటు వేయడం పౌరులందరి హక్కు,బాధ్యత,ఓటు ద్వారానే ప్రజాస్వామ్యం పరిడవిల్లుతుందని పిచ్చి రెడ్డి చెప్పారు.ఓటర్లు తమ హక్కులను,బాధ్యతలను గుర్తించి,బాధ్యతాయుతమైన పౌరులుగా నిలవాలని డాక్టర్ పిసి సాయి బాబు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ అధికారి వై. పిచ్చిరెడ్డి,ఫోరం కన్వీనర్ డాక్టర్ పిసి సాయిబాబు పాల్గొన్నారు

కూటమి రాగానే ల్యాండ్ టైటిల్ చట్టం రద్దు

- ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర - అద్దంకి : కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే ల్యాండ్ టైటిల్ చట్టాన్ని రద్దు చేస్తామని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ అద్దంకి నియోజకవర్గ కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ శనివారం సాయంత్రం అద్దంకి పురపాలక సంఘం పరిధిలోని ఆరవ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.సూపర్ సిక్స్ పథకాల వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ పేద, సాధారణ,మధ్యతరగతి రైతుల భూములు కబ్జా చేసేందుకే జగన్ రెడ్డి ల్యాండ్ టైటిల్ చట్టాన్ని తెచ్చారన్నారు.చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే ఆ చట్టాన్ని రద్దు చేస్తూ సంతకం చేస్తారన్నారు.భూములకు సంబంధించి ఇప్పటివరకు కోర్టులకు ఉన్న అన్ని అధికారాలను తీసుకెళ్లి టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి చేతుల్లో పెట్టారని ఆందోళన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో టీడీపీ, జనసేన,బిజెపి నేతలు,కార్యకర్తలు గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.

పోలీసు శాఖకు సుమతి విశేషసేవలు

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల యూనిట్కు చెందిన మహిళ హోంగార్డు టి.సుమతి సుమారు 19 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు.శనివారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయం నందు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో దుశ్శాలువతో ఆమెను ఘనంగా సన్మానించి,పదవి విరమణ ప్రశంసా పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి సమస్య వచ్చిన తనను నేరుగా సంప్రదించవచ్చని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్.ఐ షేక్.మౌలుద్దీన్,పదవి విరమణ పొందిన హోంగార్డు కుటుంబ సభ్యులు,ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇండియా కుటమి అభ్యర్థి గంటా ప్రచారం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఇండియా కూటమి బలపరచిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గంటా అంజిబాబు ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతుంది. పట్టణంలోని బేతనికాలనీలో ప్రచారంలో అంజిబాబు మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పథకాలు నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు వ్యక్తులకు అప్పగించిందన్నారు. మోడీ ప్రభుత్వం ఆదాని అంబానీలకు దేశంలోని సంపదను దోసి పెట్టడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు.రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ బాపట్ల ఎంపీ అభ్యర్థి జెడి శీలం, ఎమ్మెల్యే అభ్యర్థి గంటా అంజిబాబును ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంటా నవీన్, పట్టణ పార్టీ అధ్యక్షుడు రాజా, మాజీ కౌన్సిలర్ రోశయ్య, ఎస్వీఆర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఫుట్‌బాల్ టోర్నీకి జోయల్ ఎంపిక

విశాలాంధ్ర - చీరాల : ఆంధ్రప్రదేశ్ ఫుట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-20 స్టేట్ ఫుట్‌బాల్ ఎంపికలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాపట్ల డిస్ట్రిక్ట్ ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్లేయర్ జోయల్ ఎంపికయ్యారు.త్వరలో ఛత్తీస్‌ఘడ్‌లో జరిగే నేషనల్ ఫుట్‌బాల్ టోర్నీకి జోయల్ ప్రాతినిధ్యం వహించడం జరుగుతుందనీ జోయల్ ఎంపిక అవడానికి కృషిచేసిన జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీ.విజయ్ కుమార్,కో-ఆర్డినేటర్ ఎన్.దేవదాస్,బోనిగల ప్రేమయ్య,ప్రసన్న,నరేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు

రానున్నది కుటమి ప్రభుత్వమే

- రేపల్లె సభలో పవన్ కళ్యాణ్



విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : రానున్నది కుటమి టీడీపీ జనసేన బీజేపీ కుటమి ప్రభుత్వమే అని వైసీపీ ప్రభుత్వం పని అయిపోయిందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలిపారు. రేపల్లెలో జరిగిన పవన్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో విద్య, వైద్యం, ఉపాధి, సాగునీరు, తాగునీరు, లా అండ్ ఆర్డర్ అందని ద్రాక్షగా మారిపోయాయన్నారు. 7,300కు పైగా ఎయిటెడ్ స్కూళ్లు మూసేశారని 60 వేల మంది స్కూలు పిల్లలు చనిపోతే ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. చదువుకునే విద్యార్థులకు ప్రోత్సహం ఇవ్వకపోటం విచారకరం అన్నారు. 18 వేలకు పైగా టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే ఒక్క పోస్టు ఇవ్వలేదని విమర్శించారు. చదువుకున్న యువత మీరు ఒక్క ఛాన్స్ ఇవ్వడం వల్లే జగన్ ఎంత ద్రోహం చేయగలడే అర్థం అయ్యిందన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. అదేవిధంగా ఏటా 4 లక్షల చొప్పున ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటామన్నారు. ఉపాధి అవకాశాలు రావాలంటే పరిశ్రమలు, పెట్టుబడులు రావాలని పెట్టుబడులు రావాలంటే స్థిరమైన రాజకీయ పరిస్థితులు రాష్ట్రంలో ఉండాలన్నారు. రాష్ట్రం కోసం ఎమర్జెన్సీ తరహాలో అన్ని పార్టీలు ఏకమవ్వాలన్నారు. రేపల్లె నియోజకవర్గం పరిధిలో 1.5 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారని ఇక్కడ కాలువలు, డ్రైనేజీల్లో పూడిక తీయటం లేదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో మూడు వేల మంది కౌలు రైతులు చనిపోతే వారి కుటుంబాలకు అండగా నిలబడి నా వంతుగా ఒక్కొక్కరికి రూ. లక్ష సాయం చేశానన్నారు. మరి ఆ బిడ్డది బాధ కాదా..? ఆ బిడ్డ తల్లిదండ్రులది బాధ కాదా మోపిదేవి వెంకటరమణ రూ. పది లక్షలు పరిహారం ఇచ్చి అమర్నాథ్ గౌడ్ తల్లిదండ్రుల బాధ తీర్చగలడా.. 15 ఏళ్ల బిడ్డ ప్రాణాల ఖరీదు 10 లక్షలా అని ప్రశ్నించారు. సూర్యలంక వద్ద ఉన్న మడ అడవులు ఆక్రమించి చెరువులు తవ్వుస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో కుటమి అభ్యర్థులు అనగాని సత్యప్రసాద్, తన్నేటి కృష్ణప్రసాద్‌లను గెలిపించాలని కోరారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు

విశాలాంధ్ర - కొరిశపాడు : కొరిశపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొరిశపాడు పమిడిపాడు,దైవాలరావూరు గ్రామాల్లోని ముఖ్యమైన ప్రదేశాలలో మే 13వ తేదీ జరగబోయే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిపించేందుకుగాను సెంట్రల్ ఆర్మ్ ఫోర్సెస్,సీఐఎస్ఎఫ్ ద్వారా రూట్ మార్చ్ కవాతు వెహికల్ చెకింగ్,పెట్రోలింగ్ ఎస్సై శివయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎలక్షన్ కోడ్ ఉల్లంఘనకు సంబంధించి ఎలాంటి నేరాలకు పాల్పడవద్దని,ఎవరైనా సభలు సమావేశాలు నిర్వహించే ముందు కచ్చితంగా పర్మిషన్ తీసుకోవాలన్నారు.మైక్ పర్మిషన్ కూడా తీసుకోవాలన్నారు. రాబోయే ఎలక్షన్లలో ప్రశాంత వాతావరణంలో ఎలాంటి వివాదాలు లేకుండా జరిగేందుకు పోలీసు వారికి సహకరించాలన్నారు.ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే వారి మీద కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.